ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | 19 జనవరి, 2025 | పేజీలు : 06

# ఇవిఎం గోదాముల పరిశీలన



**ప్రజాపక్షం /వరంగల్ ప్రతినిధి :** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లోని ఇవిఎం గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ఆదనపు కలెక్టర్ సంధ్యా రాణితో కలసి శనివారం పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి, ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, మార్కెట్ కార్యదర్శి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## పేదవారికీ కల్యాణ లక్ష్మి

# గొప్ప వరం

**రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి**

ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. మెదక్ జిల్లా దుబ్బాక నియోజకవర్గం చేగుంట మండలం వడియారం గ్రామంలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి, చేగుంట తాసిల్దార్ సంబంధిత ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రభుత్వ అధికారులతో కలిసి కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, లబ్దిదారులకు చెక్కులు తరువాయి 2లో



# ముగిసిన బ్రహ్మోత్సవాలు

## భద్రకాళీ సమేతా వీరభద్రస్వామి గ్రామ పర్యటన

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీవీరభద్రస్వామి జాతర బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా ముగిసాయి. ఉత్సవాలలో చివర ముఖ్య ఘట్టమైన అగ్నిగుండాల కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నాలుగు గంటలకు బంగిమఠం పరమేశ్వరీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు భక్తిపారవశ్యంతో అగ్నిగుండంలో నడిచారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ శివుని జుటజాతం నుండి వీరభద్రుని ఆవిర్భావం, దక్షయజ్ఞానికి ప్రతిరూపమే అగ్నిగుండం అని తెలిపారు. ఇందులో భాగంగా అష్టభైరవారాధన ప్రధానమైనదని, వీరభద్రస్వామి వారికి అత్యంత ప్రీతిపాత్రమైనదని చెప్పారు. అగ్నిగుండంలో నడిస్తే ఈతి బాధలు పోయి సంస్కార దోషలు తొలిగి మనోవాక్కాయ కర్మల నుండి విముక్తి పొందుతారని తెలిపారు. సాయంత్రం భద్రకాళీ సమేతా వీరభద్రస్వామి ఉత్సవమూర్తులతో గ్రామ పర్యటన నిర్వహించారు. జాతర బ్రహ్మోత్సవాల విజయవంతంలో కృషిచేసిన ప్రజా ప్రతినిధులు, అధికారులు, భక్తులు, ప్రజలకు ఉత్సవ కమీటి ఛైర్మన్ చంద్రశేఖర్ గుప్తా, ఇఒ కిషన్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

# 250లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

## ముగ్గురి బైండోవర్

**ప్రజాపక్షం/కొడకండ్ల:** జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి కె అనిత ఆదేశాల మేరకు కొడకండ్ల, ఎక్సైజ్ పాలకుర్తి సంయుక్తంగా గుమ్మలబండ తండా, కొడకండ్ల మండలం నందు నాటు సారాలు తయారు కేంద్రాలపై దాడులు నిర్వహించి 250 లీటర్ల బెల్లం పానకం ధ్వంసంచేయడంతోపాటు 10 కేజీల బెల్లంను సీజ్ చేసి ఆరుగురు వ్యక్తులపై కేసులు నమోదుచేయడం జరిగిందని పాలకుర్తి ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ బి సంతోష్‌రెడ్డి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముగ్గురు వ్యక్తులను కొడకండ్ల తహశిల్దార్ వద్ద బైండోవర్ చేయడం జరిగిందన్నారు. ఈ దాడులలో ఎస్ఐ కె పద్మ, సివిల్ ఎస్ఐ ఎన్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.






## ఎస్‌సి వర్గీకరణ ఉద్యమానికి

# బిసి కవులు, కళాకారుల మద్దతు

20న జరిగే 'వేల గొంతులు - లక్ష డప్పుల' మహాప్రదర్శనను విజయవంతం చేయాలి

కవి రచయిత మిట్టపల్లి సురేందర్,ఎంఎస్‌పి జాతీయ నాయకులు మంద కుమార్

**ప్రజాపక్షం/హనుమకొండ :** ఎస్‌సి రిజర్వేషన్ల వర్గీకరణ పోరాటం సామాజిక న్యాయానికి నిలువెత్తు నిదర్శనమని, భారత అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టు తీర్పుకనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్‌సి వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని కోరుతూ మందకృష్ణ మాదిగ జనవరి 20న తలపెట్టిన వేయి గొంతులు లక్ష డప్పుల దండోరా సంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమానికి తరువాయి 2లో

# పేదవారికీ కల్యాణ లక్ష్మి గొప్ప వరం

(మొదటి పేజీ తరువాయి)

పంపిణీ చేశారు. అనంతరం 33 కెవి విద్యుత్ ఉప కేంద్రాన్ని మంత్రివర్యులు ప్రారంభించారు. మెదక్ జిల్లా దుబ్బాక నియోజకవర్గం చేగుంట మండలానికి చేరుకున్న మంత్రి కొండా సురేఖ కు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, కలెక్టర్ రాహుల్ రాజ్ తదితరులు పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కళ్యాణ్ లక్ష్మీ, షాది ముబారక్ పథకం పేదింటి ఆడపిల్లల పాలిట వరంగా భావించాలని, ఒక ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమాలను ప్రభుత్వాలు మారినప్పుడు ఆ పథకాలను కొనసాగిస్తుంది. అంటే అది మంచి పథకం గా భావించాలని వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్ ,రైతు రుణ మాఫీ, కార్యక్రమాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. చేగుంట70 మందికి, నార్సింగ్21 మొత్తం 91 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మీ పథకం ద్వారా 91,10, 55600 రూపాయలు చెక్కులు పంపిణీ చేశారు. ఆ పథకాలు ప్రజలకు తప్పనిసరి అవసరమని గుర్తించి తర్వాత వచ్చిన ప్రభుత్వం వాటిని కొనసాగించిందని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం పేదవారికి ఎంతో ఉపయోగపడుతుందని, పెళ్లి బట్టలు కూడా కొనుక్కోలేని పరిస్థితుల్లో ఉన్నప్పుడు కళ్యాణ లక్ష్మి పథకం అర్హులను ఆదుకుందన్నారు. ఏ పథకమైన మొదలు పెట్టినప్పుడు కొంత సమస్య తలెత్తవచ్చునని, సమస్యలు పరిష్కరించుకొని ఆ పథకం క్రమీపి ఆచరణ దిశగా ముందుకు సాగుతుందన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కళ్యాణ లక్ష్మి పథకాన్ని కొనసాగిస్తూ చెక్కులను ఇస్తుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నాలుగు పథకాలు 26 నుండి అమలు అవుతాయని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రామ గ్రామాన అధికారులు తిరుగుతున్నారని రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఈ నాలుగు సంక్షేమ పథకాలు ప్రభుత్వం



ప్రజల్లోకి తీసుకొని లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుంది. అని వివరించారు. రైతు భరోసా సంవత్సరానికి 12 వేల రూపాయలు రెండు విడతలు ఇవ్వడం జరుగుతుందన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూమి ఉన్న ప్రతి ఎకరాకి రైతు భరోసా అందిస్తామని చెప్పారు. సంక్షేమ పథకాలలో ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేదని వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఒక నియోజకవర్గానికి 3500 ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎస్సీ ఎస్టీలు ఉన్నచోట ఎక్కువగా ఇవ్వడానికి ప్రభుత్వ సిద్ధంగా ఉందని చెప్పారు. పేదవాళ్లలో కెల్లా పేదవాళ్లను గుర్తించి మొదట ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రానివాళ్లు ఎమ్మార్వో కార్యాలయం కెళ్ళి మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. గ్రామ సభలు పెట్టి వాస్తవాలు తెలుసుకొని అర్హులైన లబ్ధిదారులను ఇప్పిస్తామన్నారు. ఏ ఒక్క రూపాయి కూడా ప్రజాధనం దుర్వినియోగం కాకూడదు అనేదే ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు పోతున్నట్లు వివరించారు. రైతులకు రైతు భరోసా, చేనేతలకు పెన్షన్ ఇచ్చిన తరహాలోని కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సత్ఫలితాలను ఇస్తుందన్నారు.గుంట భూమి లేకున్న ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 12,000 ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. కుటుంబాన్ని యూనిట్ గా తీసుకొని ఈ 12 వేల రూపాయలు అందజేస్తాం అన్నారు. రేషన్ కార్డులు ఇచ్చుకుంటూ ఇందిరమ్మ ఇండ్ల సెలెక్షన్ జరుగుతుందని తెలిపారు. చిన్న పొరపాటు జరగకుండా సంక్షేమ పథకాలు అమలయేలా పగడ్బందీగా చర్యలు చేపట్టామన్నారు. పార్టీలకతీతంగా ఇందిరమ్మ కమిటీల ద్వారా లబ్ధిదారుల జాబితా ఎంపిక చేయాలన్నారు. ప్రభుత్వం లోటు బడ్జెట్ లో ఉన్న సంక్షేమ పథకాలు అందించలానే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు.దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పేదవారికి కళ్యాణ లక్ష్మి గొప్ప వరం అన్నారు. గత ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టింది. ఇప్పటి ప్రభుత్వం కూడా దాని నిర్వహిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం మంత్రి చేగుంట మండలం గొల్లపల్లి గ్రామంలో 2.16 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 33 కెవి విద్యుత్ ఉప కేంద్రాన్ని మంత్రి దుబ్బాక శాసనసభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ట్రాన్స్కో ఏ.శంకర్, ఏ.డి.ఈ శృతి, సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## బెల్టుషాపులపై కట్టడేది?

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ములుగు జిల్లా లోని గ్రామాలలో బెల్టుషాపులు వేలాదిగా ఉన్నాయి కానీ బెల్టుషాపుల యజమానులు ఒక బాటిల్‌కు రూ.50 ఎక్కువ రేటుకు మద్యం ప్రియులకు అమ్ముతున్నారు. సంవత్సరాలు గడిచిన ములుగు ఎక్సైజ్ సిఐ మామూళ్లకు బానిసై బెల్టుషాపులపై ఎలాంటి కేసులు పెట్టకుండా వారిపై చర్యలు తీసుకోవడం లేదని గ్రామాలలో ప్రజలు అంటున్నారు. కానీ కొంత మంది నిరుపేద కుటుంబానికి చెందిన ప్రజలు పూట గడవడానికి బరువు పనులు చేయలేక చేసే వృత్తి తప్పయినప్పటికి గుడుంబా తయారీ చేస్తూ గ్రామాలలో అమ్ముతున్నారు. ఆ అమ్మిన డబ్బులు రావడంతో ఆ నిరుపేద కుటుంబానికి చెందిన వారు జీవనం గడుపుతున్నారు. ఇది ఇదే మంచి సమయమని ములుగు ఎక్సైజ్ సిఐ కనికరం లేకుండా అక్రమ కేసులు పెడుతూ కుటుంబాలను వీధిలో పడేస్తున్నాడని నిరుపేద కుటుంబాలకు చెందిన కొంత మంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుడుంబా తయారీ ప్రదేశాలకు పోయి ఎవరైనా తెలియని గుడుంబా తయారీ బట్టీలు మీదేనని కేసులు పెడుతామని అక్రమ కేసులు పెడుతూ ఇబ్బందులుకు గురి చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. సిఐపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వలనే సిఐ బెల్టుషాపులపై కపట ప్రేమ నటిస్తున్నాడని ప్రజలంటున్నారు. మద్యం దుకాణాల నుండి బెల్టుషాపులకు మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆ షాపుల నుండి ముడుపులు ప్రతి నెల ముడుతున్నట్లు సమాచారం. ఎక్సైజ్ సిఐగా ఆయన జిల్లా కేంద్రంలో బాధ్యతలు చేపట్టి నాటి నుండి ఇప్పటి వరకు అతనిపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం వలన అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు సమాచారం. సిఐ అక్రమ కేసులు పెట్టడం వలన నిరుపేద కుటుంబాలు వీధిన పడుతున్నారని, అందువలన సిఐపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## రైతు భరోసా డబ్బులు వెంటనే చెల్లించాలి

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ



**ప్రజాపక్షం/ నర్సంపేట :** రైతు భరోసా డబ్బులు వెంటనే చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అన్నారు. నర్సంపేట పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో మండల బిఆర్ఎస్ నాయకుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రైతు భరోసా ఎకరాకు రూ.15 వేలు ఇస్తాం అని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడు ఎకరాకు రూ. 12 వేలు ఇస్తామని ప్రజలను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా ఎకరాకు రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ మండల కన్వీనర్ మోతే జైపాల్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మచ్చిక నర్సయ్య, కొమల్ల గోపాల్ రెడ్డి, మోతే పద్మనాభ రెడ్డి, మోటూరి రవి, కట్ల సుదర్శన్ రెడ్డి, కోడారి రవి, బండారి రమేష్, అల్లి రవి, మంచిక రాజు, కందుల రాజిరెడ్డి, పెద్ది శ్రీనివాస్ రెడ్డి, భూక్య వీరన్న, వల్లాల కర్ణాకర్, బీరం మాధవరెడ్డి, పెండ్యాల మునీందర్, భూక్య వీరన్న,కడారి కుమారస్వామి, తాళ్లపెల్లి రాంప్రసాద్, ఎండీ చాంద్ పాషా, మంచిక హరీష్, సంగెం శ్రీకాంత్, బూస రాజు తదితరులు ఉన్నారు.

## నిజాయితీ ఆటో డ్రైవర్‌కు సిఐ అభినందన

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లా నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ శనివారం తన ఆటోలో ఒక వ్యక్తి సూట్ కేస్ మర్చిపోగా దానిని తీసుకొని వచ్చి హనుమకొండ ఇన్స్పెక్టర్ కు అప్పగించడం జరిగింది. ఎవరైనా ఎవరైనా పోగొట్టుకున్న వారు ఉంటే హనుమకొండ పోలీస్ స్టేషన్ వచ్చి తగు ఆధారాలు చూపించి తీసుకోవాల్సిందిగా హనుమకొండ ఇన్స్పెక్టర్ వై సతీష్ ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే ఆటో డ్రైవర్ అభినందిస్తూ ఎక్కడైనా ప్రయాణం చేసేటప్పుడు ప్రయాణికులు జాగ్రత్తగా వస్తువులను ఒకటికి రెండు సార్లు చూసుకోవాలని, అలాగే విలువైన వస్తువులు ఉన్నప్పుడు మనం వెంబడి తీసుకెళ్లేటప్పుడు ఆ జాగ్రత్తగా వ్యవహరించవద్దు అజాగ్రత్త వ్యవహరించడం వల్ల ఎన్నో ఇబ్బందులు పడవలసి వస్తుందన్నారు. అలాగే




ఆటో డ్రైవర్ హనుమకొండ సీఐ సతీష్, పోడగొట్టుకున్న వస్తువును సీఐ సమస్యల్లో అందజేయడం జరిగింది. అలాగే వస్తువులు పోగొట్టుకున్న వారు తక్షణమే స్పందించి తీసుకువెళ్లాడుతారని కోరడంతో పాటు ఆటో డ్రైవర్ అభినందించడం జరిగింది.

## ఎస్‌సి వర్గీకరణ ఉద్యమానికి బిసి కవులు, కళాకారుల మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

బిసి కవులు, కళాకారులు మేధావులుగా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని, మాదిగల పోరాటానికి సంఘీభావంగా బిసిలు అణగారిన వర్గాల ప్రజలు సంకకు డప్పేసుకుని హన్మకొండ కు తరలాలని ప్రముఖ తెలంగాణ ఉద్యమ కవి మిట్టపల్లి సురేందర్, ఎంఎస్పీ జాతీయ నాయకులు మందకుమార్ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండలోని ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ పోరాటానికి మద్దతుగా వేల గొంతులు లక్ష డప్పుల దండోరా సంస్కృతిక మహా ప్రదర్శన విజయవంతం కోసం బిసిలుగా రాష్ట్ర వ్యాప్త పర్యటనలో దరువు అంజన్న బృందం ఆధ్వర్యంలో కవులు, కళాకారులు, రచయితలు మొదటగా వేయి స్తంభాల గుడి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలి కొనసాగుతుందని తెలిపారు. ముఖ్యఅతిథిగా గౌరవనీయులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని, వర్తమాన సామాజిక ఉద్యమాల చరిత్రలో మూడు దశాబ్దాలుగా అలుపెరుగని పోరాటం కొనసాగిస్తున్న మందకృష్ణ మాదిగ ఉద్యమం చిరస్మరణీయమైనదని అన్నారు. ఎస్సి వర్గీకరణను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, మూడు దశాబ్దాల పోరాటానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వేల్పుల సూరన్న, బొడ్డు దయాకర్, మంద రాజు, బండారి సురేందర్, గద్దల సుకుమార్, బొచ్చు తిరుపతి, మంద స్వరాజ్, కిరణ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మానుకోటలో ఉద్యమకారుల సమావేశం

**ప్రజాపక్షం/నెక్కొండ:** తెలంగాణ మలిదశ ఉద్యమంలో విరోచితంగా పోరాడిన పోరాట యోధులను ప్రభుత్వం గుర్తించి ప్రజాపాలనలో ప్రస్తుతం జరుగుతున్న గ్రామాలలో సర్వేలలో ఇందిరమ్మ ఇండ్లు మొదటి ప్రాధాన్యతగా ఉజమకాలకు ఇవ్వాలని అలాగే పలు అంశాలపై చర్చించడానికి రాష్ట్ర నేతలు నేడు మానుకోటలో సమావేశ నిర్వహిస్తున్నారని నెక్కొండ మండల ఫోరం అధ్యక్షుడు కొత్త సంపత్ రెడ్డి అన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సీమ శ్రీనివాస్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, విచ్చే స్తున్నారని వారు అన్నారు. మానుకోట సమావేశానికి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని తెలంగాణ పోరాటం లో పాల్గొన్న ప్రతి ఉద్యమకారుడు పాల్గొనాలని ఆయన అన్నారు.

## ములుగులో 3కె రన్

### మంగపేట ఎస్ఐ టివిఆర్ సూరి

**ప్రజాపక్షం/మంగపేట :** మండలంలో యువతి యువకులకు రోడ్డు భద్రత మద్యం సేవించి వాహనం నడపరాదు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి, కారు నడిపే వారు సీటు బెల్టు ధరించాలి, అధిక స్పీడ్ ప్రయాణం అనే నియమాలపై అవగాహన కొరకు రోడ్డు భద్ర త మాసోత్సవాలలో భాగంగా జనవరి 21న మంగళవారం ములుగు జిల్లా ఎస్పి శబరీష్ పర్యవేక్షణలో ములుగు జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు పాల్గొనవచ్చునని, ములుగు 3కె రన్‌లో మండలం నుండి పాల్గొనేవారు మండల పోలీస్ స్టేషన్‌లో ఆధార్‌కార్డు ఇచ్చిన నమోదు చేసుకొని సాధన ఉన్నత పాఠశాల పాత లారీ కార్యాలయం వద్ద ఉ:6 గంటలకు ములుగులో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరై 3కె రన్ మొదటి విజేతకు ఏడువేలు రెండు విజేతకు ఐదువేలు, మూడు విజేతకు మూడు వేల రూపాయలు బహుమతులు అందజేయనున్నారు. ఈ అవకాశాన్ని మండలంలో ఉన్న యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ టివిఆర్ సూరి తెలిపారు.

## నిజమైన పేదవాన్ని గుర్తించండి

**ప్రజాపక్షం/నెక్కొండ:** ప్రభుత్వం గ్రా మాలలో జరిపిస్తున్న సర్వేలలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డుల కు నిజమైన పేదవారిని అర్హులను గు ర్తించాలని ఇందులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఉందని జిల్లా పరిషత్ సీ ఈవో రామ్ రెడ్డి వరంగల్ జిల్లా నె క్కొండ మండలంలోని సీతారాంపు రం గ్రామంలో జరుగుతున్న సర్వేను ఆకస్మికంగా తని ఖీ చేసిన సందర్భంగా ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ కు ప లు సలహాలు సూచనలు ఇచ్చారు. ప్రభుత్వం నిర్ణయించిన గడువులోగా అన్ని గ్రామ పంచాయతీ లలో సర్వే పూర్తి కావాలని ఆయన అన్నారు. పంచాయతీ కార్యదర్శి దయాకర్, టీం లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పాలన...

## రాష్ట్ర దేవాదాయ,ఆటవిశాఖ మంత్రి కొండా సురేఖ



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** పేద ప్రజల సంక్షేమమే ద్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేస్తుందని రాష్ట్ర దేవాదాయ,ఆటవిశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ సిద్దిపేట అర్బన్ మండలంలోని గ్రామాల అభివృద్దికి ఒక కోటి పది లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ఆధరణను చూస్తుంటే భవిష్యత్తులో సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ ఎండా ఎగురడం ఖాయమన్నారు. రాష్ట్రంలోని అర్హులైన నిరుపేదఅందరికీ ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామన్నారు. హేమా హేమీలైన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రి హరీశరావులు ప్రాతినిధ్యం వహిస్తున్న ఉమ్మడి మెదక్ జిల్లాకు ఇంచార్జ్ మంత్రిగా నియమించినపుడు కంగారుపడ్డాను. కానీ ప్రజల నుండి వస్తున్న ఆదరణను చూసి సంతోషపడుతున్నాను. ఇందిరమ్మ స్పూర్తితో పార్టీలకు అతీతంగా అర్హులైన వారందికీ రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇల్లు,కొత్త రేషన్ కార్డులను అధికారుల ద్వారా అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి,గంప మహేందర్, బొ మ్మల యాదగిరి, భిక్షపతి,సాకి ఆనంద్,రియాజ్ ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ న్యాయవాధి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలకేంద్రానికి చెందిన ప్రముఖ న్యాయవాధి (లీగల్ సెల్ అడ్వైజర్)కోడూరి రవి తల్లి కోడూరి లక్ష్మి మృతిచెందగా శనివారం వారికుటుంబాన్ని స్టేషన్‌ఘన్‌పూర్ ఎంఎల్‌ఎ, మాజీ తెలంగాణ తొలిఉపముఖ్యమంత్రి డా,తాటికొండ రాజయ్య పరామర్శించి రవి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపారు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఇట్టబోయిన భూపతిరాజు,గోవింద సురేష్,మాజికోఆప్షన్ సభ్యుడు జాని,వేలేరు కాంగ్రెస్ పార్టీ మాజిమండలయూత్ అధ్యక్షుడు గ్రామమాజిఉపసర్పంచ్ ఎండి సద్దాంహుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## వెయ్యి గొంతులు లక్ష డప్పుల ప్రదర్శన



**ప్రజాపక్షం/ కమలాపూర్ :**ఎస్సి వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టే వేయి గొంతులు లక్ష డప్పుల ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి శనిగరపు రవీందర్ మాదిగ విజ్ఞప్తి చేశారు. కమలాపూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు డప్పు కళాకారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో డప్పు కళాకారులు, మాదిగ పెద్దలు రాజకీయ పార్టీ నాయకులు పాల్గొని డప్పులతో దరువులు వేస్తూ డప్పు కళాకారులంతా ఏకమై ఎస్సి వర్గీకరణ సాధించుకోవడం కోసం ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయడంలో భాగంగా ఈనెల 20న హన్మకొండ జిల్లా కేంద్రంలో జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పుల జిల్లా సన్నాహా మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో దండోరా డప్పు కళాబృందం టౌన్ అధ్యక్షులు మాట్ల మొగిళి మాదిగ, ఉపాధ్యక్షులు పుల్ల సదానందం మాదిగ, కార్యదర్శి శనిగరపు రవీందర్ సుక్క మాదిగ, ప్రధాన కార్యదర్శి పుల్ల అనిల్, కోశాధికారి గొర్రె ఆదాము, నాయకులు పుల్ల వినోద్ కుమార్, మాజీ ఎంపిపి మాట్ల రమేష్ మాదిగ, మాజీ ఎంపిటిసి మాట్ల వెంకటేశం మాదిగ, మాజీ సర్పంచ్ శనిగరపు సమ్మయ్య మాదిగ, మాదిగ కుల పెద్దలు పుల్ల కొమురయ్య మాదిగ, పుల్ల శ్రీనివాస్ మాదిగ, పుల్ల రామస్వామి మాదిగ, పుల్ల ఐలయ్య మాదిగ, మాట్ల కుమార్ మాదిగ పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేర్చాలి

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మైల జయరామ్‌రెడ్డి



**ప్రజాపక్షం/మంగపేట:**మంగపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం రాష్ట మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ సూచనల మేరకు మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన మల్లూరు గ్రామం నుండి కమలాపురం వరకు గ్రామాలలోని ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని ఒక్కో ఎంపిటిసి పరిధిలోని ఒక్కో క్లస్టర్ల వారిగా ఒక్కో క్లస్టర్‌కు ఐదు నుండి ఏడు మంది వరకు ఇన్‌చార్జిలను నియమించడం జరిగింది. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు పథకాలను ముందుకు తీసుకెళ్ళాలని ప్రజా ప్రభుత్వం మహిళలకు రాష్టం నలుమూలలు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఒక్కో ఇంటికి 200 యూనిట్ల గృహ జ్యోతి పథకం, చదువుకునే యువతకు విద్య వికాసం పథకం అదేవిధంగా గత ప్రభుత్వం పదేండ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, మన ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి రేషన్ కార్డును మంజూరు చేస్తూ ఫిబ్రవరి నుండి ఉచిత సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, అదేవిధంగా సన్నవడ్లకు రూ. 500 బోనస్‌ను అందిస్తున్నామని, ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజాపాలన అభివృద్ధి పనులను ప్రజల సంక్షేమ పథకాలను పల్లెల్లోకి ప్రతి ఊరు, వాడ గడప గడపకు తీసుకెళ్ళి ప్రజలకు అర్థం అయ్యే విధంగా వివరించాలని, జనవరి 28 నుండి నాలుగు పథకాలు రాబోతున్నాయని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వల్లేపల్లి శివప్రసాద్, పూజారి సురేందర్‌బాబు, అయ్యోరి యాణయ్య, సిద్దంశెటి వైకుంఠం, పచ్చా శేషగిరిరావు, ముత్తినేని ఆదినారాయణ, కారుపోతుల నర్సయ్య, పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, మురుకుంట్ల నరేందర్, చాద మల్లయ్య, బొల్లికొండ యాదగిరి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని కబ్జాకు గురి కాకుండా కాపాడాలి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని కబ్జాకు గురి కాకుండా కాపాడాలని ఏబిఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్, బిఆర్ఎస్‌వి డివిజన్ నాయకులు సదిరం వినయ్, పిడిఎస్‌యూ నాయకులు మహేందర్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతం సిద్ధూ, బిఆర్ఎస్‌వి పట్టణ అధ్యక్షులు దేవోజు హేమంత్ డిమాండ్ చేశారు. నర్సంపే పట్టణంలోని డిగ్రీకళాశాల స్థలాన్ని విద్యార్థి సంఘాల నాయకుల ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట డివిజన్ లోని వివిధ మండలాల గ్రామాల నుండి డిగ్రీ విద్యా అభ్యసించేందుకు విద్యార్థులు నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అడ్మిషన్ పొంది చదువుతున్నారన్నారు. ఈ విషయంపై వరంగల్ జిల్లా కలెక్టర్, నర్సంపేట ఆర్డిఓ వెంటనే స్పందించి, నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలం చుట్టూ హద్దులు ఏర్పాటు చేసి చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆ స్థలాన్ని డిగ్రీ కళాశాల విద్యార్థులకు కేటాయించాల్సిందిగా అధికారులను కోరనున్నట్లు తెలిపారు. లేని పక్షాన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ప్రశాంత్, వినయ్, రంజిత్, ప్రమోద్, రమ్య , శ్రీలేఖ, ప్రసాద్, ఉషాకిరణ్, రఘు, చిరంజీవి, రవీందర్, కృష్ణ, డిగ్రీ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ్ అన్నల క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో సర్వాయి పాపన్న విగ్రహం వద్ద గౌడ హక్కుల పోరాట సమితి మొకు దెబ్బ సంయుక్తంగా 2025 26 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మోపు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ మాట్లాడుతూ, గౌడ అన్నలు ఆర్థికంగా, విద్యాపరంగా, రాజకీయపరంగా, ఎంతో ఎత్తుకు ఎదగాలని సూచించారు. మోపు దెబ్బ రాష్ట్ర నాయకులు అంబాల రామ్ గోపాల్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు కారింగుల సురేష్, గౌడ సొసైటీ అధ్యక్షుడు కక్కెర్ల నాగయ్య, ప్రముఖ పత్రిక విలేకరి పబ్బతి సుధాకర్, నెక్కొండ మాజీ వైస్ ఎంపీపీ సారంగపాణి, కొండి రాము, చెన్నకేశవులు, మధు, వెంకట్, కుందూరు సాంబయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ వయస్సు పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు ప్రభుత్వం పెంచాలని ఆలోచన చేస్తున్నట్లుగా వెలువడుతున్న వార్తల నేపథ్యములో పదవీ విరమణ వయస్సు పెంపుదల ఆలోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని బహుజన్ క్లాస్ టీచర్స్ అసోసియేషన్(బిసిటిఎ) ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ తుమ్మ తిరుపతి ప్రభుత్వాన్ని కోరారు. ఈ రకమైన ఆలోచన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగుల ఆశల మీద నీళ్లు చల్లే అవకాశం ఉందని, వాళ్లు భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేని పరిస్థితి ఏర్పడుతుందని, వయోభారం మీద బడి,పోటీ పరీక్షల్లో ఉద్యోగాలు పొందలేని పరిస్థితి నెలకొంటుందని, వయసు పరిమితి దాటి పోవడం లాంటి సంఘటనలు వల్ల నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోతారని పేర్కొన్నారు. కావున ఈ ఆలోచనను వెంటనే ప్రభుత్వం విరమించుకోవాలని ఈ పదవి విరమణ పెంపు వలన బలహీన బడుగు బలహీన వర్గాల అభ్యర్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు అందరిని ద్రాక్షగా మారతాయని తెలిపారు. అణగారిన వర్గాల నిరుద్యోగుల్లో తమ జీవితంలో ఈ ప్రభుత్వ నిర్ణయం అశనిపాతం కాబోతున్నదని వాపోతున్నారని,ఈ ప్రభుత్వం పదవీ విరమణ వయసుకు నిర్ణయం వల్ల అణగారిన వర్గాల కుటుంబాలు నిరుద్యోగుల కుటుంబాలు ఇంకా అద:పాతాళానికి చేరుకునే అవకాశం ఉందని,కావున ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని పున సమీక్షించి పదవీ విరమణ పెంపు నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని బీసీటీఏ కకోరుతుందన్నారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇంజినీర్లకు ఆటల పోటీలు



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ములుగు, ఏటూరునాగారం, భూపాలపల్లి, నర్సంపేట డివిజన్లలోని ఇంజినీర్స్, ఉద్యోగులు సీఈ ఆధ్వర్యంలో క్రికెట్, షటిల్ బ్యాడ్మింటన్, క్యారమ్స్ పోటీలను హసన్‌పర్తిలోని కిట్స్ కళాశాల మైదానంలో శనివారం నిర్వహించారు. ఈ ఆటల పోటీల్లో సుమారు 65 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. వృత్తిరిత్యా ఎప్పుడూ బిజీగా ఉండే ఉద్యోగులు మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నారాయణ తెలిపారు. ఈ పోటీల్లో బసవప్రసాద్, డీఈలు గోకారపు శరత్‌బాబు, రవికుమార్, యశ్వంత్, గిరిధర్, రమేశ్, అసిస్టెంటు ఇంజినీర్స్ భాస్కర్, ప్రణీత్, డీఓ సంతోష్ పాల్గొన్నారు.



## మల్లన్నను దర్శించుకున్న బక్కి వెంకటయ్య

**ప్రజాపక్షం/కొమురవెల్లి:** కొమురవెల్లి మల్లికార్జున స్వామిని శనివారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషనర్ చైర్మన్ బక్కి వెంకటయ్య దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చైర్మన్ హోదాలో మొదటి సారి కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సిలివేరు సిద్ధప్ప, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్, పుట్ట కనక రాజు, కనకమల్లేశ్, బండి రమేష్, విరాట్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉర్సు ఉత్సవాలు



**ప్రజాపక్షం /హత్నూర:** హత్నూర మండలం కాసాల గ్రామ శివారులో రేగోడ్ చింతల్ దౌల్తాబాద్ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఘనంగా 745వ సయ్యద్ ఆహ్మద్షా ఖాద్రి బుకరె రహమతుల్లా అలై ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కసాల దౌల్తాబాద్ గ్రామాల నుండి సాయంత్రం గంధం ( సంధల్ ) కార్యక్రమాల ఊరేగింపులు జరిగాయి. అన్నదాన కార్యక్రమం, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. స్థానికులు, ప్రజాప్రతినిధులు చుట్టు పక్కల గ్రామస్తులు ప్రతి ఒక్కరు కులమతాలకు అతీతంగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని తమ్మడపల్లి (ఐ) గ్రామానికి చెందిన మాజీ మిలిటెంట్, మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు రడపాక యాదగిరి అనారోగ్యంతో మృతి చెందడంతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, మాజీ సర్పంచ్ అనిత సుధాకర్‌బాబు, నాయకులు సుదర్శన్, శ్రీనివాస్, అయోధ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



-ఎమ్మెల్యే చింతాప్రభాకర్

**ప్రజాపక్షం /సదాశివపేట:** సదాశివపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలానికి సంబందించిన వివిధ గ్రామాల 32 మంది లబ్దిదారులకు 10 లక్షల ఆరు వేల 500 రూపాయల సీఎం రీలీఫ్ ఫండ్ చెక్కులను సంగారెడ్డి శాసన సభ్యులు చింతాప్రభాకర్ ఆదేశాలతో సదాశివపేట పిఏసిఎస్‌చైర్మన్ సబ్బతి రత్నాకర్ రెడ్డి, మండల పార్టీ అద్యక్షులు పెద్ద గొల్ల అంజనేయులు లబ్దిదారులకు అందజేశారు. గత పది సంవత్సరాల నుండి వివిధ అనారోగ్య కారణాల వల్ల రోగాల బారినపడిన బాదితులకు అండగా నిలుస్తు ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఖర్చుల నిమిత్తము చెక్కుల రూపంలో ఇప్పిస్తున్నటువంటి శాసన సభ్యులు లబ్దిదారుల తరపున మండలం తరపున ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు చింత సాయి నాథ్ మాజీ ఎంపీపీ తొంట యాదమ్మ, కృష్ణయ్య మండల పార్టీ ప్రదాన కార్యదర్శి అరిపోద్దీన్, తాజా మాజీ ఎంపిటీసీలు, సత్యనారాయణ, మాదవరెడ్డి సుదాకర్, అల్లం లలిత, రవికుమార్, మాజీ సర్పంచులు మునిగే నవీన్ లక్ష్మారెడ్డి సంగమేశ్వర్ నల్లోల్ల కుమార్, నరేష్ గౌడ్, మాణయ్య, రాములు, సల్లావుద్దీన్, హరీష్ ప్రసాద్ గౌడ్, సంగన్న శ్రీశైలం, శ్రీనివాస్ రెడ్డి, బసవరాజ్, రమేష్, గణేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయం ద్వారా పండే పంటలే తినాలి

డిడిఎస్ కెవీకె పర్యావరణ శాస్త్రవేత్త డాక్టర్ స్నేహలత



**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి :** జహీరాబాద్ డిడియస్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న 25వ పాత పంటల జాతర శనివారం న్యాల్కల్ మండల రేజింతల గ్రామానికి చేరుకుంది. విత్తనాలను కూడిన ఎడ్ల బండ్ల ప్రదర్శన చూపవరులను ఎంతగానో ఆకట్టుకుంది. డిడియస్ అధికారి వినయ్ కుమార్ మాట్లాడుతూ ఆహార అలవాట్లలో మార్పులు చేసుకోవాలని, మంచి ఆరోగ్యం కోసం సేంద్రియ పద్ధతిలో పండించిన తిండి గింజలను భుజించాలని సూచించారు. పాత పంటలైన కొర్ర, సజ్జ, సామ, తైదలను పండించి ఆరోగ్యం వాతావరణం కాపాడుకోవాలని కోరారు. డిడిఎస్ కేసికే పర్యావరణ శాస్త్రవేత డాక్టర్ ఎన్ స్నేహలత మాట్లాడుతూ భూమిలో ఎంత తేమ ఉందో మట్టి పరీక్షలు జరుపుతున్నామని తద్వారా సేంద్రియ ఎరువులు ఏ మేరకు వాడాలి ఏ పంట వేయాలి, రైతులకు సూచనలు చేస్తున్నామన్నారు. కూరగాయలు పండించే రైతులకు నారు అందజేస్తున్నామని వర్మీ కంపోస్ట్ శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. పాత పంటలు పండించి ఆరోగ్యం కాపాడుకోవడమే కాకుండా ముందు తరాలకు పంటల విశిష్టతను తెలియజేయాల్సిన భాద్యత ప్రతి ఒక్కరికి ఉందన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ పాత పంటలను ప్రతి ఒక్కరు తినాలని వాటిని పండించాలని సూచించారు. కార్యక్రమంలో సోసైటీ, సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, డిడిఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దివ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మండలంలో ఇందిరమ్మ మోడల్ హౌస్



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ప్రతి మండలంలో ఇందిరమ్మ మోడల్ హౌజ్ నిర్మాణం చేస్తున్నట్లు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించడం గొప్ప విషయమని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న అన్నారు. శనివారం బచ్చన్నపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు మోడల్ హౌస్ శంకుస్థాపన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ పేద వారి ఇంటికల నెరవేర్చడమే సీఎం రేవంత్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి లక్ష్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రేషన్ కార్డుల ప్రక్రియ కొనసాగుతుందని, ప్రతి ఒక్క కుటుంబానికి రేషన్ కార్డు వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, మాస పేట రవీందర్‌రెడ్డి, దాచేపల్లి నర్సింగ రావు, గణపురం నాగేష్, మహేందర్, గిద్దల రమేష్, రాజు, ఎల్లయ్య, యాదగిరి, ఉపేందర్ రెడ్డి, బాబు, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేయాలని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని సిరి సన్నగూడెం, తీగారం, లక్ష్మి నారాయణపురం గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యాకర్తలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలను చైతన్యం చేయాలన్నారు. పేదలకు అండగా కాంగ్రెస్ జెండా నిలుస్తుందని, ప్రజలకు భరోసా ఇవ్వాలని తెలిపారు. కొత్త రేషన్‌కార్డులతోపాటు అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా



పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, పార్టీ నాయకులు పోగు శ్రీనివాస్, మణెమ్మ, శ్రీశైలం, కుమార్, ఐలేష్, ఇంద్రారెడ్డి, ఆంజనేయులు, రవిచందర్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిర ప్రారంభోత్సవం



**ప్రజాపక్షం /సదాశివపేట :** సదాశివ పేట పురపాలక సంఘం కార్యాలయంలో కౌన్సిల్ సమావేశ మందిరాన్ని చైర్మన్ ఆపర్ణ పాటిల్ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్‌లో కలిసి శనివారం నాడు పారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ జనరల్ ఫండ్ నుండి 40 లక్షల రూపాయలతో మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరాన్ని సుందరీకరించడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, కౌన్సిల్ సభ్యులు సహకారంతో సమావేశ మందిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ కమీషనర్ ఉమా, మున్సిఫల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలలో రాణించాలి



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** క్రీడాకారులు క్రీడలలో రాణించి ఉన్నత స్థానాలలో నిలవాలని మాజీ ఎంపీపీ రడపాక సుదర్శన్ అన్నారు. మండల కేంద్రంలో బజ్జూరి మణికాంత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలకు ఆయన హాజరై మాట్లాడుతూ క్రీడలతో యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్‌రావు, బేబీ, శ్రీనివాస్, ఎండీ ముజీబ్, శివరాజు, బజ్జూరి చందర్, పాలకుర్తి నాగార్జున, మెరుగు సమ్మయ్య, ముజీఫ్, రాజు, బైరి రవి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ క్రీడా స్ఫూర్తి ఉండాలి: మాజీ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ప్రతి ఒక్కరూ కర్యుడా స్ఫూర్తిని కలిగి ఉండాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. భూపాలపల్లి సుభాష్ కాలనీలో నిర్వహిస్తున్న జంగేడు భూపాలపల్లి గెట్ టుగెదర్ 2025 క్రికెట్ పోటీలను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే క్రీడాకారులను పరిచయ కార్యక్రమం అనంతరం కేక్ కట్ చేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో మొన్న జరుపుకున్న సంక్రాంతి పండుగ తరువాత ఎవరి వృత్తుల్లో వారు నిమగ్నమై పోయే వేల గత సంవత్సర స్మృతులను గుర్తు చేసుకుంటూ ఒక్క ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. క్రీడాకారులందరూ ఒక్క వేదిక ఏర్పాటు చేసుకుని కలుసుకొని ఆడే ఈ క్రికెట్ ఎంతో ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తుంది. క్రికెట్ ఆడేవాళ్ళకంటే చూసేవాళ్ళకి ఎక్కువ టెన్షన్ ఉంటుందని తెలిపారు. క్రీడా స్ఫూర్తి ప్రతి ఒక్కరూ అలవర్చుకొని ఒక్క పరాజయం మన గెలుపుకు నాందిగా చేసుకుని గెలుపు కోసం పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ నూనె రాజు, కౌన్సిలర్లు ముంజ పెల్లి మురళి, తిరుపతి, కొత్త హరిబాబు, బిఆర్ఎస్ నాయకులు బండారి రవి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# యుగ పురుషుడు ఎన్టీఆర్

### టిడిపి భూపాలపల్లి ఇంచార్జ్ మొక్కిరాల జనార్ధన్ రావు

### ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు యుగ పురుషుడని టిడిపి భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జి మొక్కిరాల జనార్దన్ రావు కొనియాడారు. ఉమ్మడి తెలుగురాష్ట్రం ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ భూపాలపల్లి నియోజకవర్గం భాధ్యులు మొక్కిరాల జనార్ధన్ రావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అమృత వర్షిణి వృద్ధ ఆశ్రమంలో పండ్లు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లోమాచర్ల నగేష్, వరంగల్ పార్లమెంట్ కార్యదర్శి కందుకూరి నరేష్, పరకాల నియోజకవర్గం భాధ్యులు, బయ్యన మహేందర్, జిల్లా నాయకులు, బయ్యన సంధ్యారాణి, తెలుగు మహిళా నాయకురాలు, దండుగుల అశోక్, తెలుగు యువత నాయకులు నల్ల రవి, ఎస్సీ సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**పాలకుర్తిలో..**

ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు శనివారం మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో మండల పార్టీ అద్యక్షుడు గజ్జెల్లి వెంకన్న (ల్యాబ్) ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గణపురం ఎల్లయ్య, టీఎన్ ఎస్ఎఫ్ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి ఉపేందర్, మండల మహిళ అద్యక్షురాలు విమల, నాయకులు రమేష్, బిక్షపతి, సోమనాథం, తదితరులు పాల్గొన్నారు.

**నర్సాపూర్‌లో..**

నర్సాపూర్ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా శనివారం నర్సాపూర్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు కంది ప్రభాకర్ కొండి కుమార్ సంతోష్ గుప్తా, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ముత్యం సుదర్శన్ మాదిగలు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్తలు తారక రామారావు అడుగుజాడలో నడవాలని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మహాదేవపూర్‌లో..**

మండలకేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలనుడాక్టర్ సతీష్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పులమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అయ్యూబొద్దీన్, పోత వెకటస్వామి, జాడి గట్టయ్య, కేదారి ప్రవీణ్ కుమార్, రాజెందర్ సింగ్, పోత రమేష్ సాగర్ల రవి తదితరులు పాల్గొన్నారు.

**రఘునాథపల్లిలో..**

శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో టీడీపీ మండల అధ్యక్షుడు రామచంద్రయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటుచేయగా టీడీపీ పార్టీ శ్రేణులు పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ కార్యదర్శి ఎడ్ల మల్లేశం, మైనార్టీ సెల్ నాయకులు మహ్మద్ జహంగీర్, ఉమ్మగోని నరసయ్య, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కొంగరి నర్సింగరావు, నాయకులు తానాజీ, ఈర్య నాయక్, శ్రీహరి, శ్రీనివాస్, మల్లేశం, యాదగిరి, నరసయ్య, రవి, ఉమేష్, యాదగిరి, దశరథలు పాల్గొన్నారు.



**చిట్యాలలో...**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రజారంజక పాలన అందించిన నట సర్వబౌములని తెలుగుదేశం పార్టీ భూపాలపల్లి జిల్లా అడక్ కమిటీ సభ్యుడు కోడెల భద్రయ్య అన్నారు. నందమూరి తారక రామ రావు 29వ వర్ధంతి వేడుకలను శనివారం చిట్యాల మండల కేంద్రంలో మండల నాయకుడు కొత్తూరు జయపాల్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులతో కోడెల కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి అభిమానులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దూడపాక సాంబయ్య, గుమ్మడి శంకర్, సామల సాంబయ్య, సూత్రపు వంశీ, కుర్ర సుబ్బారావు, మల్లయ్య, మోదుగుల రామారావు తదితరులు పాల్గొన్నారు.

**మంగపేటలో..** మండలంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు ఆంధ్రుల ఆరాధ్యదైవం చలనచిత్రాన్ని ఏలిన నటుడు స్వర్గీయ ఎన్టీఆర్ 29వ వర్ధంతి మంగపేట మండల కేంద్రంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జాగర్లపూడి నాగేశ్వరరావు, కారుపోతుల యాకొబ్రం, ఎస్‌కే అఫ్జల్ పాషా, మండవ రామకృష్ణ, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.







## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/రేగోడ్:** మండల కేంద్రము లో పోచరం గ్రామ వద్ద జిల్లా ఎస్పి ఉదమ్ కుమార్ రెడ్డి అదేశాల మేరకు శనివారం ఎస్సై పోచయ్య సమావేశం నిర్వహించారు వాహనదారులు ప్రజలుకు అవగాహన సదుస్సు నిర్వహించరు హెల్మెట్ ధరించాలని వాహనదారులు పత్రాలను వెంట పెట్టుకోవాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని సెల్ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని నెంబర్ ప్లేట్లు లేని వాహనాల పై చర్యలు తీసుకుంటామని సూచించారు సైబర్ నేరాగాలు మిమ్మల్ని అరెస్టు చేస్తాం మీ పిల్లలు పై కేసులో ఉన్నాయి జైల్లో పెడతాం అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్లు చేసి డబ్బులు వేయాలంటూ మోసం చేస్తున్నట్టు తెలుస్తుంది జాగ్రత్తగా ఉండాలని అన్నారు సైబర్ నేరాల పట్ల అప్రవక్తగా ఉండాలి ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఓటిపి చెప్పవద్దని గుర్తు తెలియని వ్యక్తులు బ్యాంకు మేనేజర్ అంటూ కాల్ చేస్తున్నారని వాళ్లకు ఓటిపి చెప్పవద్దని సూచించారు ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## యోగాపై అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/చిట్యాల:** మండల కేంద్రంలోని ప్రభు త్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ బి.శ్రీదేవి అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యుగంధర్ ఆధ్వర్యంలో శనివారం యోగా గురువు రఘుపతి చేత యోగపై అవగాహన సదస్సును ఏర్పాటు చేసి యోగా గురువు రఘుపతి మాట్లాడుతూ, యోగా అంటే శరీరం మనస్సు భావోద్వేగం, శక్తి స్థాయిలను అభివృద్ధి చేసే వ్యాయామ సాధనల సమాహారం, యోగాలో శారీరక భంగిమలు, శ్వాస పద్ధతులు, ధ్యానం వంటివి ఉంటాయి. యోగా చేయడం వల్ల శరీర బలం, వశ్యత పెరుగుతుంది. నొప్పులు తగ్గుతాయి, ఒత్తిడి తగ్గుతుంది. నరాలు ఉపశమనం పొందుతాయి, మనస్సు ప్రశాంతపడుతుంది. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మోడల్‌హౌస్‌కు స్థల పరిశీలన



**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండల కేంధ్రమైన శివ్వంపేటలో ప్రభుత్వం అర్హులైన వారికి నిర్మించే ఇందిరమ్మ ఇంటి మోడల్‌హౌజ్‌కు శనివారం జిల్లా అధికారులు స్థల పరిశీలన చేశారు. హౌజింగ్ పీడీ మానిక్యం, హౌజింగ్ డీఈఈ సంజీవ్‌రెడ్డి, ఎంపీడీఓ నాగేశ్వర్‌గుప్తాతో కలసి పరిశీలించారు. శివ్వంపేటలోని రైతువేదిక సమీపంలో మోడల్‌హౌజ్‌ను త్వరలోనే నిర్మిస్తామని తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు

**ప్రజాపక్షం/టేకుమట్ల :** టేకుమట్ల మండలంలోని దుబ్యాల గ్రామనికి చెందిన బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసి మెంబర్ సంగి రవి తండ్రి సంగి రత్నం ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ దుబ్యాల గ్రామానికి వచ్చి సంగీ రవి, కుటుంబాన్ని విమర్శించారు. సంగీ రత్నం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దొడ్డే సమ్మయ్య, సమాజ్ పార్టీ జిల్లా ఇంఛార్జి దూడపాక సుమన్, భూపాలపల్లి జిల్లా బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు పొన్నం బిక్షపతి గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు మారేపల్లి బిక్షపతి, బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు సంగీ రవి వర్మ, ప్రశాంత్, శ్రీనాథ్‌లు పాల్గొన్నారు.

## ముగిసిన జవహర్ నవోదయ ప్రవేశ ఎంపిక పరీక్ష



**ప్రజాపక్షం/గజ్వేల్ :** మెదక్ ఉమ్మడి జిల్లా జవహర్ నవోదయ విద్యాలయ ప్రస్తుత విద్యా సంవత్సరానికి ఆరవ తరగతిలో ప్రవేశానికై జరిగిన ప్రవేశ ఎంపిక పరీక్ష శనివారం ప్రశాంతంగా ముగిసింది. ఉమ్మడి మెదక్ జిల్లాలోని 30 పరీక్షా కేంద్రాల్లో ఎంపిక పరీక్షలు నిర్వహించగా, 6465 అభ్యర్థులకు గాను మంది 4361 మంది అభ్యర్థులు హాజరయ్యారని ప్రిన్సిపల్ రాజేందర్ పేర్కొన్నారు. మెదక్ జిల్లాలోని 8 పరీక్షా కేంద్రాలలో 1083మంది అభ్యర్థులు హాజరవగా, సంగారెడ్డి జిల్లాలోని 12 పరీక్ష కేంద్రాలలో 1613మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఆలాగే సిద్దిపేట జిల్లాలోని 10 పరీక్షా కేంద్రాలలో 1665 మంది అభ్యర్థులు హాజరైనట్లు మున్సిపల్ రాజేందర్ స్పష్టం చేశారు. ఈ ప్రవేశ ఎంపిక పరీక్ష ఉమ్మడి మెదక్ జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించడానికి సహకారాన్ని అందించిన మూడు జిల్లాల కలెక్టర్లకు, విద్యాశాఖ అధికారులకు, మరియు ఇతర సిబ్బందికి మున్సిపల్ రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/టేకుమట్ల :** టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ రూపొందించిన కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ ను శనివారం పార్టీ నాయకులతో కలిసి సతీష్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తు చేస్తూ ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ ను తీసుకోవాలని విషయంతో పార్టీ తరపున రూపొందించినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఇంటికి ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడంతో పాటు ప్రతి ఇంట్లో కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ ఉండేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** అరాచకాలు బ్లాక్మెయిల్ తో కాలం గడుపుతున్న వాళ్లు బిఆర్ఎస్ పార్టీ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని, సంవత్సర కాలంగా వ్యాపార, వాణిజ్య, సామాన్య ప్రజలను రాబందుల్లా పీక తింటున్న అధికార పార్టీ నాయకులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని అడ్డగోలుగా సెటిల్మెంట్లకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్న వారు ఎవరో ప్రజలకు తెలుసు అని బిఆర్ఎస్ మాజీ రాష్ట్ర రైతు సమన్వయ సమితి డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సంపేట పట్టణం లోని మాదన్నపేట రోడ్డు, మల్లంపల్లి రోడ్డు ప్రాంతమంతా 111సర్వే నెంబరులో సుమారు 2800 వందల ఎకరాల విస్తీర్ణంలో గత 40 సంవత్సరాల కాలం నుండి ప్రజలు ఇళ్లు నిర్మాణం చేసుకొని, వాణిజ్య, వ్యాపారాలు చేసుకుంటున్నారన్నారు. వీరికి రక్షణ కల్పించేది పోయి కంచె చేను మేసిన విధంగా ఇటీవల కాలంలో ఏకపక్షంగా ఒక చిరు వ్యాపారి ఇంటిపైన, వ్యాపార సంస్థలపైన ఫిర్యాదులు చేసి బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతున్నారన్నారు. అధికార పార్టీ నాయకునిగా చలామణి అవుతున్న ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకుడే 2024 25 సంవత్సరంలో మల్లంపల్లి రోడ్డు కు ఏజెన్సీ ప్రాంతమైన రాజుపేట శివారులో 117/1/15Bలో రెండెకరాల స్థలాన్ని కొనుగోలు చేసి అక్రమంగా వెంచర్ చేసి అమ్మకాలు చేస్తున్నాడు కదా మరి ఆయనకు ప్రభుత్వ నిబంధనలు వర్తించవా అని ప్రశ్నించారు. ఇటీవల కాలంలో నెక్కొండ రోడ్డులో అన్ని అనుమతులు తీసుకొని వెంచర్ వేసి ఫ్లాట్లు క్రయ విక్రయాలు జరిగి సంవత్సరాలు గడిచిన తర్వాత అధికారంలోకి రాగానే అధికారులను బెదిరించి వెంచర్ లోపలికి పోకుండా దారి మూత వేసి ట్రైంచ్ తీపియటంలో ఆంతర్యం ఏమిటన్నారు. మున్సిపల్ పాలకవర్గ పదవి కాలం కొద్ది రోజుల్లో ముగిస్తుందని తెలిసి పట్టణంలో కొత్తగా నిర్మాణం చేపడుతున్న ఇండ్ల యాజమాన్యాల దగ్గరకు వెళ్లి మున్సిపల్ పర్మిషన్ లేవని, గతంలో ఏర్పాటైన వెంచర్ల దగ్గరికి వెళ్లి పర్మిషన్లు లేవని బెదిరింపులకు గురి చేస్తూ వసూళ్లకు పాల్పడుతున్న ఘటనలు నర్సంపేట పట్టణంలో అనేకం ఉన్నాయని ఆరోపణ చేశారు. అవసరాల కోసం పొద్దున పార్టీ మారి సాయంత్రానికి తిరిగి సొంత ఇంటికి వచ్చానని చెప్పుకునే వారు పార్టీల ఫిరాయింపుల గురించి మాట్లాడే హక్కు ఉందా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ, బిఆర్ఎస్ డివిజన్ నాయకులు డాక్టర్లు లెక్కల విద్యాసాగర్ రెడ్డి, బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, క్లస్టర్ బాధ్యులు బండి రమేష్, ప్రధాన కార్యదర్శి వేణుముద్దుల శ్రీధర్ రెడ్డి, బిఆర్ఎస్ యువజన పట్టణ అధ్యక్షుడు రాయిడి దుశాంత్ రెడ్డి, కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం, గందె రజిత చంద్రమౌళి , రామ సాయం శ్రీదేవి సుధాకర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, వార్డు అధ్యక్షులు రావుల సతీష్, సంపంగి సాలయ్య, చుక్కా అనిల్, మద్దెల సాంబయ్య, పల్నాటి సాంబయ్య, సందీప్, దొమ్మటి సంతోష్ తదితరులుపాల్గొన్నారు.



## రైతు భరోసా రేషన్ కార్డులు పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్

**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** మండలంలోని ముసలాపూర్ పెద్దాపూర్ అప్పాజీపల్లి గ్రామాలలో మండల స్పెషల్ ఆఫీసర్ కరుణాకర్ తహసిల్దార్ మల్లయ్య రైతు భరోసా రేషన్ కార్డులు శనివారం పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, వ్యవసాయ అధికారి రాజేష్, ఏఈఓ లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి

**సాకులు చూపి సంక్షేమ పథకాల్లో కోత విధించడం సిగ్గుచేటు**

**గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్**



**ప్రజాపక్షం/గజ్వేల్:** అర్హులైన లబ్దిదారులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, ప్రజాపాలనలో స్వీకరించిన అర్జీలలో కేవలం 30 శాతం మాత్రమే లబ్దిదారులుగా గుర్తించి మిగిలిన వారికి మొండి చెయ్యి చూపడం సిగ్గుచేటని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ నిలదీశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలు, ప్రభుత్వ పెద్దల మాటలు కోటలు దాటుతుండగా, అమలులో మాత్రం చేతలు గడప దాటడం లేదని స్పష్టం చేసింది. ఎంత మందికైనా రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించినప్పటికీ అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ సభల్లో అర్హులను గుర్తిస్తామని చెప్పిన ప్రభుత్వం కొంతమందిని మాత్రమే లబ్ధిదారులుగా గుర్తించడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. గ్రామ సభల్లో నిర్ణయం చేయాల్సిన లబ్దిదారుల జాబితాను ప్రభుత్వమే గ్రామాలకు పంపడం సరికాదని, కొద్దిమందికే సంక్షేమ పథకాలను అందించి అందరికీ ఇచ్చేశాం అనే పద్దతిలో ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. రైతు భరోసాలో కోతలు పెట్టడం, జీరో కరెంట్ బిల్లులు, రూ 500లకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ భరోస, ఉపాధి కూలీల అంశంలో కోతలు పెట్టడం, ఋణ మాఫీ సగం మందికి కూడా మాఫీ చేయకుండానే చేతులు దులుపుకోవడం, అర గ్యారంటీని ఆమలు చేసి ఆరు గ్యారంటీలు ఆమలు చేశామని అబద్దాలు చెప్పడం సీఎం రేవంత్ రెడ్డి కే చెల్లిందని ఆక్షేపించారు. రేషన్ కార్డు లబ్దిదారుల జాబితాలో పేర్లు రాని వారిలో ఆందోళన పెరుగుతుందని, వెంటనే స్పందించి మిగతా లబ్దిదారుల విషయంలో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన లబ్దిదారులందరికి రేషన్ కార్డులతో పాటు అన్ని సంక్షేమ పథకాలను ఎలాంటి కోతలు లేకుండా వర్తింప చేయాలని, లేని పక్షంలో అర్హులైన లబ్దిదారులతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# విద్యార్థులు డ్రాప్ అవుట్ కాకుండా చర్యలు చేపట్టాలి

**విద్యార్థులలో ఆలోచన శక్తి, సృజనాత్మకత పెంచే విధంగా ఉత్తమ బోధన జరగాలి**

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** జిల్లాలో పదవ తరగతి ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా సంబంధిత ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో పదవ తరగతి పరీక్షలు నిర్వహణ, ఉత్తమ ఫలితాలు సంబంధిత అంశాలపై జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ప్రత్యేక అధికారులు, ప్రిన్సిపల్, ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులందరు ఇచ్చిన ప్రొఫార్మాను నింపాలని, పరీక్షలలో ఫయిల్ అయ్యే విద్యార్థులను గుర్తించి వారు ఏమే అంశాలలో వెనకబడ్డారో తెలుసుకుని వాటిలో ఉత్తీర్ణత పొందే విధంగా వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రత్యేక తరగతుల ద్వారా విద్యాబోధన జరగాలన్నారు. 10 తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులందరిని కళాశాలలో చేర్పించే బాధ్యత ప్రధానోపాధ్యాయులు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితులలో కూడా వారినీ డ్రాప్ అవుట్ కాకుండా చూడాలని తెలిపారు. ప్రభుత్వపాఠశాలల్లో నిరుపేద విద్యార్థులు చదువుతారు. పాఠశాలల్లో మౌలిఖవసతులు పెంచేవిధంగా ప్రయత్నిస్తున్నామని, పిల్లలకు కాన్సెప్ట్ అర్థమయ్యే విధంగా బోధించాలని, విద్యార్థులలో ఆలవచనశక్తి, సృజనాత్మకత పెంచే విధంగా బోధించాలని తెలిపారు. జిల్లాలో పాఠశాలకు వెళ్ళని పిల్లలను గుర్తించే సర్వేను అందరూ కాంప్లెక్స్ (ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించి బడిబయట పిల్లల వివరాలు సేకరించి వారిని పాఠశాలలో చేర్పించాలని, చెప్పారు. పిల్లలు ఉచిత నిర్బంధ విద్య హక్కు చట్టం పగడ్బందీగా అమలు జరగాలని చెప్పారు. గ్రౌండ్ బేస్ లెర్నింగ్ అన్ని పాఠశాలలో అమలు జరగాలన్నారు.జిల్లాలోని 96 పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు ప్రధానోపాధ్యాయులందరూ మార్చి 2025 పరిక్షలలో 98.5 ఉత్తీర్ణత సాధిస్తామని కలెక్టర్ కు హామీ ఇచ్చారు. జిల్లాలోని 739 మంది విద్యార్థులు 10 జీపీఏ సాదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, అకాడమిక్ మానిటరింగ్ అధికారి జిల్లాలోని జిల్లా పరిషత్, ప్రభుత్వ అన్నిరకాల రెసిడెన్షియల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రెస్సిపల్/ స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## రైతు భరోసా కోసం విధివిధానాలపై అవగాహన



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని నగరం తండా గ్రామంలో శనివారం రోజున రైతుభరోసా కార్యక్రమంలో భాగంగా మండల ప్రత్యేక అధికారి జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ నిజాంపేట్ నగరం తండా గ్రామాలను సందర్శించి సర్వే నిర్వహిస్తున్న రెవిన్యూ, వ్యవసాయ పంచాయతి సిబ్బందికి పలు సూచనలు చేసి సర్వే ని సక్రమంగా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ సురేష్ కుమార్, ఇంచార్జి ఏడిఏ రాజనారాయన్, ఏఓ సోమలింగారెడ్డి, ఆర్ఐ, ఏఈఓఎస్ పంచాయతీ సెక్రెటరీస్ పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్‌టీఆర్ వర్ధంతి



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో ఉమ్మడి రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగాశనివారం వర్ధన్నపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చాడ మరియా సురేఖ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నందమూరి తారక రామారావు నట సార్వభౌముడు తెలుగుదేశం పార్టీ స్థాపించి 8 నెలలకే అధికారంలో తీసుకువచ్చిన ఘనత అయినది. తన ముఖ్యమంత్రి అయిన తర్వాత రెండు రూపాయలకు కిలో బియ్యం పేదవళ్లకు ఇండ్లు వృద్దులకు పెన్షన్ పటేల్ పట్వారి వ్యవస్థపై ఉక్కు పాదం మోపిన నాయకుడు. రైతులకు భూమి శిస్తు నుండి విముక్తి కలిగించిన ఏకైక ముఖ్యమంత్రి మహిళలకు సమాన హక్కులు కలిగి ఉండేలా జీవో తీసుకొచ్చిన మహానీయుడు మహిళా సంఘాలకు రుణాలతో పాటు సంక్షేమ పథకాలు చట్టసభల్లో అధికారాలు తీసుకువచ్చిన నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల అడక్ కమిటీ మెంబర్ మునుకుంట్ల దేవేందర్, చెనిగల రాజు, కమిండ్ల సమ్మయ్య, పల్లె కృష్ణా రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్చక సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ధూప దీప నైవేద్య అర్చక సంఘం భూపాలపల్లి జిల్లా 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. అనంతరం అర్చకుల సమస్యలపై ఎమ్మెల్యే వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ జీవన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, అప్పం కిషన్, తోట రంజిత్ స్థానిక నాయకులు పాల్గొన్నారు

## వ్యాధులను ముందే గుర్తిస్తే చికిత్స చేయడం సులభం: వైద్యాధికారి వికాస్



**ప్రజాపక్షం/రేగోడ్:** మండల కేంద్రము లో శనివారం ప్యారారం గ్రామంలో వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్షలు చేసుకొవాలని మందులు వాడాలని రేగోడు వైధాధికారి వాకాస్ అన్నారు ప్యారారం గ్రామంలో టిబి ధీర్ఘకాలిక వ్యాధుల వాటి లక్షణాల పై ప్రజలకు అవగాహన కల్పించారు ఒకేసారి బరువు తగ్గడం దగ్గు జ్వరం లక్షణాలు పదే పదే రావడం బిపి షుగర్ లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేసుకోవాలని రిఫోర్టు ఆధారంగా వ్యాధులను గుర్తించి చికిత్స చేసుకుంట్ ఏ వ్యాధినైనా బాగు చేయొచ్చని తెలిపారు ఈయన వెంట వైద్య సిబ్బంది తదిలరులు ఉన్నారు